
# ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ చర్చ్

లక్డికపూల్, హైదరాబాద్-500 004.

# యేసు ప్రభువుని సిలువ శ్రమల మండల కాల ధ్యాన ప్రణాళిక




1964-2014
GOLDEN JUBILEE



SILVER JUBILEE 25 1990-2015 Celebrations NEW BUILDING

**2015**

**18 ఫిబ్రవరి నుండి 28 మార్చి వరకు**

**ప్రతి దినం సాయంత్రం**

**6-30 నుండి 8-00 వరకు**

*Rev. Yesu Ratnam Devarapalli*

**PARISH PASTOR**

*Associate Pastors*

*Rev. B. Robert Vijay Kumar*

*Rev. C.G.D. Jeevadanam*

*Rev. B.J. Kishore Babu*

*Ad-hoc. Committee Members*

#6-1-68, Lakdi-ka-pool, Saifabad, Hyderabad - 500 004. Talangana Ph : 040-23234241, 9391326677

# కార్యక్రమములు

| రోజులు | తేది | వారము | ధ్యానాంశము | పరిశుద్ధ లేఖనము | ప్రసంగీకులు |
|---|---|---|---|---|---|
| **1** | **18-2-2015** | భస్మబుధవారం | ఉపవాస ప్రార్థన | మత్తయి **6:16-21** | రెవ. దేవరపల్లి యేసురత్నం. ప్యారిష్ పాస్టర్ |
| 2 | 19-2-2015 | గురువారము | శ్రమలో నిరీక్షణ | లూకా 18:31-34 | రెవ. రాబర్ట్ విజయకుమార్ |
| 3 | 20-2-2015 | శుక్రవారము | పట్టుదలతో ప్రార్థన | లూకా 18:35-43 | రెవ. సి.జి. డి. జీవదానం |
| 4 | 21-2-2015 | శనివారము | పరిశుద్ధమైన కోరిక | లూకా 19:1-5 | రెవ. బి.జె. కిషోర్ బాబు |
| | | | **22-2-2015** లెంటులోని మొదటి ఆదివారము - రెవ. బి.జె. కిషోర్ బాబు | | |
| 5 | 23-2-2015 | సోమవారము | విధేయత - ఆసక్తి | లూకా 19:11-28 | శ్రీ పిట్టా రాజమోహన్ రాయ్ |
| 6 | 24-2-2015 | మంగళవారము | స్తుతికి పాత్రుడు | లూకా 19:29-40 | శ్రీమతి యస్. మంజుల చెలమ్ |
| 7 | 25-2-2015 | బుధవారము | తండ్రి చిత్తము | మార్కు 14:32-42 | శ్రీ సి. జి. దైవాదీనం |
| 8 | 26-2-2015 | గురువారము | సాత్వికము గొప్పతనం | మార్కు 10:35-45 | శ్రీమతి డా॥ కె. హెన సునీత |
| 9 | 27-2-2015 | శుక్రవారము | తండ్రి ప్రేమ | లూకా 15:18-24 | రెవ. బి.జె. కిషోర్ బాబు |
| 10 | 28-2-2015 | శనివారము | మెళకువతో కూడిన ప్రార్థన | మార్కు 13:32-37 | డా॥ శారా పాసల |
| | | | **1-3-2015** లెంటులోని **2**వ ఆదివారము - రెవ. దేవరపల్లి యేసురత్నం ప్యారిష్ పాస్టర్ | | |
| 11 | 2-3-2015 | సోమవారము | క్రీస్తు యోనా కంటే గొప్పవాడు | మత్తయి 12:39-41 | శ్రీ బందిల దేవరాజ్ |
| 12 | 3-3-2015 | మంగళవారము | క్రీస్తుకు కల్గిన మనస్సు | ఫిలిప్పీ 2:1-8 | శ్రీమతి జి. నిక్సన్ |
| 13 | 4-3-2015 | బుధవారము | దేవుని యందు నిరీక్షణ | కీర్తన 42:11 | శ్రీమతి బి. శాంతి రాబర్ట్ |
| 14 | 5-3-2015 | గురువారము | విశ్వాసము | లూకా 8:44-47 | శ్రీ.డా॥ పాల్ రత్నకర్ |
| 15 | 6-3-2015 | శుక్రవారము | నిత్య జీవపు మాటలు | యోహాను 6:67-70 | రెవ. బి. రాబర్ట్ విజయకుమార్ |
| 16 | 7-3-2015 | శనివారము | తైలాభిషేకము | మార్కు 14:1-9 | శ్రీ ఆర్. ఇమ్మనుయేల్ సామ్రాజ్యము |
| | | | **8-3-2015** లెంటులోని **3**వ ఆదివారము - రెవ. సి.జి.డి. జీవదానమ్ | | |
| 17 | 9-3-2015 | సోమవారము | సజీవమైన దేవుని వాక్యం | హెబ్రి 4:11-13 | శ్రీ గోడి విజయ పీటర్సన్ |
| 18 | 10-3-2015 | మంగళవారము | పగిలిన హృదయము | మార్కు 14:1-9 | శ్రీ దేవరపల్లి షాలేమ్ రాజ్ |
| 19 | 11-3-2015 | బుధవారము | అంజూరపు చెట్టు | మార్కు 11:12-14 | శ్రీమతి బి. కవిత కిషోర్ |
| 20 | 12-3-2015 | గురువారము | నిత్యజీవం | యోహాను 3:13-16 | శ్రీమతి ప్రసునా మార్టిన్ |
| 21 | 13-3-2015 | శుక్రవారము | సిలువ శక్తి | 1కొరంథి 1:17-18 | రెవ. దేవరపల్లి యేసురత్నం. ప్యారిష్ పాస్టర్ |
| 22 | 14-3-2015 | శనివారము | అవమానము | యోహాను 3:13-16 | శ్రీ యన్. యస్.జె. ప్రకాశ్ రాజ్ |
| | | | **15-3-2015** లెంటులోని **4**వ ఆదివారము - రెవ. బి. రాబర్ట్ విజయ కుమార్ | | |
| 23 | 16-3-2015 | సోమవారము | సత్యము స్వతంత్రము | యోహాను 8:31-38 | శ్రీ యం.సుమన్ క్రిష్టోఫర్ |
| 24 | 17-3-2015 | మంగళవారము | పేతురు పశ్చాత్తాపము | మార్కు 14:66-72 | శ్రీమతి డి. జయప్రద యేసురత్నం |
| 25 | 18-3-2015 | బుధవారము | జీవ జలము | యోహాను 4:4-14 | శ్రీ జి. జాకబ్ నిక్సన్ |
| 26 | 19-3-2015 | గురువారము | ఆత్మ ఫలములు నిత్య జీవము | మార్కు 10:17-27 | శ్రీమతి కె. సుందరలీల |
| 27 | 20-3-2015 | శుక్రవారము | నిత్య నిబంధన (మంచి కాపరి) | హెబ్రి 13:20-21 | రెవ. బి.జె. కిషోర్ బాబు |
| 28 | 21-3-2015 | శనివారము | వేదన | లూకా 19:41-46 | శ్రీ వీరబత్తుల రాజు |
| | | | **22-3-2015** లెంటులోని **5**వ ఆదివారము - రెవ. బి.జె. కిషోర్ బాబు | | |
| 29 | 23-3-2015 | సోమవారము | సమాధానార్థమైన శిక్ష | యెషయ 53:4-5 | శ్రీ ఈతకోటి సువర్ణ రాజు |
| 30 | 24-3-2015 | మంగళవారము | గెత్సెమనెతోటలో ప్రార్థన | మార్కు 14:32-42 | శ్రీమతి డా. యస్. మేరి జొన్స్ |
| 31 | 25-3-2015 | బుధవారము | న్యాయపీటం ఎదుట క్రీస్తు | మార్కు 14:53-65 | పాష్టర్ జె. స్టాన్లీ బాబు |
| 32 | 26-3-2015 | గురువారము | క్రొత్త జన్మ | యోహాను 3:1-8 | శ్రీ అల్లడి జేసుదాస్ |
| 33 | 27-3-2015 | శుక్రవారము | సిలువ సహనము | హెబ్రి 12:2 | రెవ.సి.జి.డి. జీవదానమ్ |
| 34 | 28-3-2015 | శనివారము | శత్రువు చేతిలో ప్రభువు | మార్కు 14:43-52 | పాష్టర్. దర్శి కిరణ్ పాల్ |

## సాయంకాల ఆరాధన క్రమము

### కీర్తన

బో : తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్ముని యొక్కయు నామమున
సభ : ఆమేన్
బో : ఓ ప్రభువా, నా పెదవులను తెరువుము
సభ : అప్పుడు నా నోరు నీ స్తోత్రమును బయలుపరచును
బో : ఓ దేవా, నన్ను విడిపించుటకు త్వరగా రమ్ము
సభ : ఓ ప్రభువా, నా సహాయమునకు త్వరగా రమ్ము
బో : తండ్రికిని కుమారునికిని పరిశుద్ధాత్మకును
సభ : ఆదియందు ఇప్పుడు ఎల్లప్పుడు యుగయుగములందుండునట్లు మహిమ కలుగునుగాక –ఆమేన్

### సంకీర్తనము

అందరు : నిందితుడై క్రీస్తు మరణ మొందునంతగా, శ్రమనొందునంతగా, సిల్వనొందునంతగా, ఇంపొందుగా తగ్గించుకొనియె నొనర వినయుడై

### బైబిలు పఠనము

బో : ఓ ప్రభువా! మమ్మును కనికరింపుము
సభ : దేవునికి స్తోత్రము కలుగునుగాక

### త్రైకుని మహిమ

తండ్రికిన్, కుమారునికిన్, పరిశుద్ధాత్మకును ఆదియందు, ఇప్పుడు ఎల్లప్పుడు, యుగయుగము లందుండునట్లు మహిమ కలుగునుగాక, –ఆమేన్.

### కీర్తన, ప్రసంగము

అందరు : దహనబలి నీకు నినిష్టము, మరియు దైవ బలులు విరిగిన ఆత్మయే=యెహోవ దేవా! విరిగి నలిగియనయట్టి–హృదయం బలక్ష్యంబు జేయవు ॥ నీ కటాక్షముతో సీయోనుకు నిపుడే నెనరుతోడను మేలు సేయుము = ప్రాకటంబుగను యెరూషలేమునకు ప్రాకారములను గట్టింపుము ॥ అంతట నీతియుక్తంబులౌ బలులు – యాగములు సర్వాంగ హోమముఁ =లెంతో యిష్టంబౌ బలిపీఠము మీద నెన్నో కోడెల జనులర్పింతురు ॥ దహన ॥
బో : నా ప్రార్థన నీ సన్నిధిని పరిమళ వాసనార్థమైన కానుకగా నుండుగాక
సభ : నా చేతులెత్తుట నీకు సాయంతన యాగముగా నుండును గాక

### సెలవు గీతము

1. నీ సమాధానము – దాసునికిప్పుడు – నాథా దేవా =
యిచ్చి–నీ మాట చొప్పున – పోనిచ్చుచున్నావు – నాథా దేవా ॥
2. అన్యులకు నిన్ను–బయలుపరచెడి – వెలుగు గాను =
నీకు – అణగు ప్రజలైన – ఇశ్రాయేల్ వారికి – మహిమగాను ॥
3. నరులకై నీవు ఏ–ర్పరచిన రక్షణన్–నాథా దేవా =
యిదిగో – నా కనులు చూచి యా–నందించుచున్నవి – నాథా దేవా ॥
4. తండ్రికి సుతునికిఁ పరిశుద్ధాత్మకును – గలుగుగాక =
మహిమ – తరగక సదాకాలము–యుగయుగములకును–గలుగు నామేన్ ॥

### ప్రభుని కనికరము

బో : ప్రభువా, మమ్మును కనికరింపుము
సభ : ప్రభువా, మమ్మును కనికరింపుము
బో : క్రీస్తూ, మమ్మును కనికరింపుము
సభ : క్రీస్తూ, మమ్మును కనికరింపుము

### సమాధాన సంగ్రహ ప్రార్థన

అందరు : ఓ దేవా! పరిశుద్ధములైన కోరికలన్నియు, మంచి యాలోచనలను న్యాయములైన సర్వ కార్యములును నీ వలననే కలుగుచున్నవి. మేము హృదయపూర్వకముగా నీ యాజ్ఞలకు లోబడునట్లు, శత్రుభయము నుండి నీ వలన సంరక్షింపబడి మా కాలమును నిశ్చలమైన నెమ్మదితో గడుపునట్లును, లోకము ఇయ్యనేరని ఆ సమాధానము నీ సేవకులకు అనుగ్రహింపుమని నీతోను పరిశుద్ధాత్మతోను సదాయేకదేవుడై యుగయుగములందు జీవించుచు పరిపాలించుచు నుండు మా రక్షకుడైన యేసుక్రీస్తు పుణ్యమును బట్టి నిన్ను వేడుకొనుచున్నాము, ఆమేన్
బో : మనము ప్రభువును సన్నుతింతుము
సభ : దేవుని స్తోత్రము కలుగును గాక
బో : ప్రభువు మీతో నుండుగాక
సభ : మీ యాత్మతో నుండుగాక
బో : ప్రభువు తన జనులకు బలము నిచ్చును
సభ : ప్రభువు తన జనులను సమాధానముతో నాశీర్వదించును
బో : **ప్రార్థన, ప్రభువు ప్రార్థన దీవెన**

RUTHARTPRINTERS@9963776600